సాక్షి తిరుపతి

గురువారం | 25 | ఏప్రిల్ | 2024



సర్కారు బడి..చదువులమ్మ ఒడి

ఈ సారి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. కార్పొరేట్‌ను తలదన్నేలా పదిలో ఫలితాలు సాధించారు. - 8లో



శ్రీవారికి చందనాలంకరణ

రాపూరు: పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి బుధవారం చందనాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.



రూ.10 లక్షల విరాళం

తిరుమల: శ్రీవారి అన్నదానం ట్రస్ట్‌కు కోల్‌కత్తాకు చెందిన రచిత్‌పొద్దార్ రూ.10 లక్షలు విరాళంగా అందజేశారు.

న్యూస్‌రీల్

నేటితో నామినేషన్ల ప్రక్రియ ముగింపు



నామినేషన్ దాఖలు చేస్తున్న తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి

తిరుపతి అర్బన్: నామినేషన్ల జోరు కొనసాగుతోంది. ఆరో రోజు బుధవారం మొత్తం 67 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇప్పటివరకు మొత్తం 201 నామినేషన్లు వచ్చినట్టు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. కాగా గురువారంతో నామినేషన్ల గడువు పూర్తవుతుందని వెల్లడించారు. కాగా బుధవారం వైఎస్సార్‌సీపీ నుంచి తిరుపతి పార్లమెంట్‌కు మద్దిల గురుమూర్తి పార్టీ బీఫాంతో మరో సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు.

ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.84 కోట్లు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ హుండీ ఆదాయం రూ.1,84,37,260 వచ్చినట్లు ఈఓ ఎస్వీ నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆలయంలోని గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద హుండీ లెక్కింపు చేపట్టినట్టు వెల్లడించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా బంగారు 121 గ్రాములు, వెండి 607.450 కిలోలు, విదేశీ కరెన్సీ 122 నోట్లు వచ్చినట్టు తెలిపారు. 33 రోజుల హుండీ ఆదాయం లెక్కించినట్టు ఆయన పేర్కొన్నారు.

నేడు మోహిత్‌రెడ్డి నామినేషన్

చంద్రగిరి: వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను పార్టీ శ్రేణులు బుధవారం చురుగ్గా చేపట్టారు. కనీవినీ ఎరుగని రీతిలో నామినేషన్ మహోత్సవాన్ని నిర్వహించేందుకు పార్టీ నాయకులు, చెవిరెడ్డి అభిమానులు సమాయత్తమయ్యారు. సుమారు 50వేల మందికి పైగా ఈ ర్యాలీలో పాల్గొనన్నుట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. గురువారం ఉదయం 8.30 గంటలకు స్థానిక చంద్రగిరి నాగాలమ్మ ఆలయం వద్దకు చేరుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడి నుంచి ర్యాలీగా నామినేషన్ వేయడానికి బయల్దేరనున్నారు. చంద్రగిరి పాతపేట మీదుగా టవర్‌క్లాక్ సర్కిల్ వద్దకు చేరుకుని ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు.

నేడు విశ్వంలో పాలిసెట్ ఉచిత మోడల్ టెస్ట్

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి వరదరాజనగర్‌లోని విశ్వం పాఠశాలలో గురువారం ఉదయం 10గంటలకు పాలిసెట్ మోడల్ టెస్ట్‌ను ఉచితంగా నిర్వహించనున్నట్లు విద్యాసంస్థ అధినేత డాక్టర్ ఎస్.విశ్వనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న నిర్వహించనున్న పాలిసెట్‌కు అనుగుణంగా నమూనా పరీక్షను నిర్వహించనున్నామని, తద్వారా విద్యార్థులు వెనుకబడ్డ అంశాలను గుర్తించి, అసలైన పరీక్షలో రాణించేందుకు దోహదమవుతుందని పేర్కొన్నారు. ఈ నమూనా పరీక్షకు విద్యార్థులు హాల్ టికెట్ జిరాక్స్ కాపీతో హాజరు కావాలని, ఇతర వివరాలకు 86888 88802, 93999 76999 నంబర్లలో సంప్రదించ వచ్చని ఆయన కోరారు.

జయం మనదే

"చంద్రబాబు మాయమాటలకు కాలం చెల్లింది.. కుప్పం ప్రజలకు వాస్తవం అర్థమైంది.. 35 ఏళ్ల మోసంపై అవగాహన వచ్చింది.. అందుకే సంక్షేమ సుపరిపాలనకు ప్రజానీకం జైకొడుతోంది.. ఇచ్చిన మాట నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే మద్దతు పలుకుతోంది.. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను ప్రభంజనం కొనసాగనుంది.. కుప్పం కోటపై వైఎస్సార్‌సీపీ జెండా సగర్వంగా ఎగరనుంది'' అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి తరలి వచ్చిన అశేష జనసందోహాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

- కుప్పంలోనూ గెలుపు తథ్యం
- భరత్ మంత్రి కావడం ఖాయం
- చంద్రబాబు ఆటలు ఇక సాగవు
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ నామినేషన్‌కు పోటెత్తిన జనం



వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి అశేషంగా తరలివచ్చిన ప్రజలు



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి, పక్కన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రెడ్డెప్ప, భరత్

కుప్పం: సార్వత్రిక ఎన్నికల్లో కుప్పంలోనూ విజయం మనదే అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం వైఎస్సార్ సీపీ కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణరాఘవ జయేంద్ర భరత్ నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక తిరుపతి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ 35 ఏళ్లుగా మాయమాటలతో చంద్రబాబు కుప్పం ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం జనం మేలుకున్నారని ఇక బాబు ఆటలు సాగవన్నారు. సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కుప్పంలోను వైఎస్సార్ సీపీ విజయం సాధించడం తథ్యమని, భరత్ మంత్రి కావడం ఖాయమని వెల్లడించారు. కుప్పం చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ర్యాలీకి హాజరైన జనాలను చూస్తే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరుగెత్తుతాయని తెలిపారు. చంద్రబాబుకు మాట్లాడేందుకు ఏమీ లేక, ఉమ్మడి జిల్లాలో ఎక్కడికి వచ్చినా తనపై విద్వేష పూరిత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మే 13న పోలింగ్ నాడు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప, ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీ రెడ్డెప్ప మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో చిత్తూరు పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేస్తున్నానని, ఆశీర్వదించాలని కోరారు.



సమష్టి కృషితో జెండా ఎగురవేస్తామంటున్న ఎమ్మెల్యే అభ్యర్థి భరత్



కుటుంబసమేతంగా నామినేషన్ వేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి భరత్

మీ బిడ్డను ఆదరించండి..

ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ మాట్లాడుతూ ఐదేళ్లుగా మీ అందరి మధ్యన మీ బిడ్డగా తిరుగుతూ, మీ బాగోగులు చూస్తున్న తనను మీ కుటుంబ సభ్యునిగా గుర్తించి ఆదరించాలని విన్నవించారు. నామినేషన్ ర్యాలీకి పిలుపు ఇవ్వగానే నియోజక వర్గం నలుమూలల నుంచి తండోపతండాలుగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రేమ, మంత్రి పెద్దిరెడ్డి, తనపై అభిమానంతో వచ్చిన జనాలను చూసి టీడీపీ వారు ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. చంద్రబాబుకు మే 13న ఇదే జనం ఓటుతో దిమ్మ తిరిగేలా జవాబు ఇస్తారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ, రెస్కో చైర్మన్ సెంథిల్, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

కూటమిని మడతపెట్టేందుకు సిద్ధమా?

- బాబు అబద్ధాలు నమ్మేస్థితిలో ప్రజలు లేరు
- కపట కూటమిని మడతపెట్టేందుకు ప్రజలు సమాయత్తం
- తిరుపతి 36, 28, 17 డివిజన్ల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన



తిరుపతి 36వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: 'ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి మళ్లీ మోసగించేందుకు చంద్రబాబు కుటిల యత్నం పన్నారు. వీటిని ఎవ్వరూ నమ్మొద్దు. కపట కూటమికి ఓటుతో తగిన బుద్ధి చెప్పండి. టీడీపీ, జనసేన, బీజేపీని మడతపెట్టి మూలనపెట్టండి' అని ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతి నగరంలోని 36, 28, 17 డివిజన్లలో బుధవారం కార్పొరేటర్లు కుడితి సుబ్రమణ్యం, పొన్నాల చంద్ర, తాల్లూరి రత్నకుమారి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు నల్లానిబాబు ఆధ్వర్యంలో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం భూమన మాట్లాడుతూ జగనన్న సహకారంతో గత 40 ఏళ్లలో ఎన్నడూ జరగనంతగా తిరుపతిని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దిన ఘనత భూమన అభినయ్‌కే దక్కుతుందన్నారు. తిరుపతిలో అభినయ్ చేసిన అభివృద్ధి గత పాలకులకెవ్వరికీ సాధ్యం కాలేదని చెప్పారు. 22 మాస్టర్‌ప్లాన్ రోడ్లు తిరుపతి ప్రజలతో పాటు శ్రీవారి భక్తులకు స్వర్గధామంగా మారాయన్నారు. 22ఏ రద్దుతో 8వేల కుటుంబాల్లో వెలుగులు నింపామని గుర్తుచేశారు. అందరిలా ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు అడగడం లేదని, తిరుపతిని ఎంతో అభివృద్ధి చేశాకే ప్రజల వద్దకు వచ్చి ధైర్యంగా ఓట్లు అడుగుతున్నామని చెప్పారు. అదే కూటమి అభ్యర్థికి తిరుపతి ప్రజల సమస్యలేమైనా తెలుసా? అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో అభినయ్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుబాల, కో–ఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాషా, పార్టీ నాయకులు తొండమనాటి వెంకటేష్‌రెడ్డి, తాల్లూరి ప్రసాద్, ఎస్వీ సురేష్‌రాయల్, ద్వారకనాథ్, శివాచారి, చిన్ని పాల్గొన్నారు.

తిరుపతికి ఉపరాష్ట్రపతి రాక రేపు

తిరుపతి అర్బన్: జిల్లాకు భారత ఉప రాష్ట్రపతి జగ్దీప్ దన్కర్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విచ్చేస్తున్న నేపథ్యంలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆయన ఎస్పీ కృష్ణకాంత్ పటేల్‌తో కలసి భద్రత లైజన్ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం ఉప రాష్ట్రపతి జిల్లాకు విచ్చేయనున్నట్టు వెల్లడించారు. గురు, శుక్రవారాల్లో రెండు రోజుల పాటు రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటన ఉంటుందన్నారు. ఈనెల 26న ఉదయం 10.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుంచి రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరి వెళ్లి శ్రీవారిని దర్శించుకుంటారన్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12.30 గంటలకు తిరుమల నుంచి బయలుదేరి ఒంటి గంటకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం చేరుకుని స్నాతకోత్సవంలో పాల్గొంటారని చెప్పారు. మధ్యాహ్నం 2.30కు తిరుపతి–రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగు ప్రయాణం కానున్నట్టు వెల్లడించారు. భారత ఉప రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఈనెల 25న సాయంత్రం4.40 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని, రాత్రి తిరుపతిలోనే బస చేస్తారన్నారు. మరుసటి రోజు శుక్రవారం ఉదయం ఉపరాష్ట్రపతికి రేణిగుంట విమానాశ్రయంలో సాదరస్వాగతం పలుకుతారని చెప్పారు. అనంతరం 11.10 గంటలకు తిరుపతి బర్డ్ హాస్పిటల్, శ్రీపద్మావతి చిల్డ్రన్ హార్ట్ సెంటర్లను సందర్శిస్తారని తెలిపారు. తర్వాత భారత ఉపరాష్ట్రపతికి వీడ్కోలు పలికిన అనంతరం విజయవాడకు తిరుగు ప్రయాణం కానున్నట్టు వెల్లడించారు. అదనపు ఎస్పీ వెంకట్రావు, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఏఎస్పీలు కులశేఖర్, డీఈవో వీ.శేఖర్, రుయా ఆస్పత్రి అధికారులు, డీసీహెచ్ఎస్ ఆనందమూర్తి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, ఎయిర్‌పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

కౌలు రైతుకు వెన్నుదన్ను

'రైతే రాజు. రైతు బాగుంటే ఆ గ్రామం బాగుంటుంది. గ్రామం బాగుంటే ఆ రాష్ట్రం బాగుంటుంది. అందుకే రైతుకు వెన్నుదన్నుగా ఉంటాం..' అంటూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం తూచాతప్పక పాటించింది. కౌలు రైతుకు అన్ని విధాలా తోడ్పాటు అందించింది. బ్యాంక్ రుణాల నుంచి సబ్సిడీ ఎరువులు.. విత్తనాల వరకు అందించి మరింత ప్రోత్సహించింది. దీన్ని చూసి ఓర్వలేక పచ్చపత్రిక తప్పుడు కథనాలతో అడ్డదిడ్డ రాతలకు దిగింది.

- జిల్లాలోని కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు
- ఏటా రైతు భరోసా, బ్యాంక్ రుణాలు
- రాయితీపై విత్తనాలు, ఎరువులు
- పచ్చమీడియా పచ్చి అబద్ధాలు
- తప్పుడు సమాచారంతో కట్టుకథలు
- రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు



తిరుపతి అర్బన్: ప్రస్తుత ప్రభుత్వంలో సొంత భూమి లేకున్నా, కౌలు కింద భూములను పొంది పంటల సాగుకు ముందుకు వచ్చే కౌలు రైతులకు అండగా నిలిచింది. పాద యాత్రలో ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులను గుర్తించి, వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులను జారీచేసింది. వీటి ఆధారంగా సాధారణ రైతులతో సమానంగా వారికి అన్ని సంక్షేమ పథకాల్లో అవకాశం కల్పించింది. ప్రతి ఏటా కౌలు రైతులకు కూడా రైతు భరోసా, బ్యాంక్ రుణాలు, రాయితీపై విత్తనాలను అందించి ఆదుకుంటోంది. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటుతో కౌలు రైతులు ఆనందంగా పంటల సాగు చేస్తున్నారు. అయితే పచ్చ మీడియాకు ఇవేమీ కనిపించక పోగా, తప్పుడు లెక్కలు, తప్పుడు రాతలతో రైతులను గందరగోళంలోకి నెడుతోంది. బుధవారం 'జగన్ తిలోద'కౌలు' శీర్షికన తప్పుడు కథనాన్ని ప్రచురించింది. దీనిపై రైతులు మండిపడుతున్నారు.

రాయితీ విత్తనాలు

కౌలు రైతులకు సాగుకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను రాయితీపై అందించింది. ఇందుకుగాను కౌలు రైతులు తమ గుర్తింపు కార్డును అధికారులకు చూపెట్టాల్సి ఉంటుంది. ఈ గుర్తింపు కార్డుల ఆధారంగా సాధారణ రైతులతో సమానంగా రాయితీపై వేరుశనగ, చిరుధాన్యాలు, వరి లాంటి విత్తనాలను 80 శాతం రాయితీపై పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.



ఈనాడులో ప్రచురితమైన తప్పుడు కథనం

జిల్లా సమాచారం

కౌలు రైతులు	5,150
కౌలు కార్డులు	3,800

అందరికీ బ్యాంక్ రుణాలు, రైతు భరోసా

రాయితీలతో ఎరువులు, విత్తనాలు

రాయితీ పనిముట్లు

రైతులకు లబ్ధి ఇలా..

వైఎస్సార్ రైతు భరోసా (ఐదేళ్లలో)
8.7 లక్షల మందికి లబ్ధి

వైఎస్సార్ రైతు భరోసాతో
రూ.1,200 కోట్లు

వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలు
1.23 లక్షల మందికి



వ్యక్తిగత బ్యాంక్ రుణాలు

జిల్లాలోని కౌలు రైతులకు ప్రస్తుత ప్రభుత్వం ఎప్పటికప్పుడు బ్యాంకు రుణాలను అందిస్తోంది. పంట రుణాల కోసం ముందుకు వచ్చిన ప్రతి రైతుకూ బ్యాంకుల ద్వారా రుణ సాయం చేయిస్తోంది. ఇందులో భాగంగా 754 మంది కైలు రైతులకు వ్యక్తిగత రుణం కూడా ఇప్పించింది.

10 ఎకరాలు కౌలు చేస్తున్నా



మామూలు రైతులతోపాటు కౌలు రైతులను ప్రభుత్వం సమానంగా చూస్తోంది. వారికి అందిస్తున్న అన్ని ప్రభుత్వ రాయితీలు మాకు కూడా మంజూరు చేస్తోంది. నేను 10 ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్నాను. ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల ద్వారా ఏటా నాకు రూ.39 వేలకు పైగా లబ్ధి చేకూరింది. ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు. – వెంకటయ్య, కౌలు రైతు, వాకాడు

పెట్టుబడికి ఆధారం దొరికింది



రైతు భరోసా మొత్తాన్ని పెట్టుబడికి వాడుకుంటున్నాను. ప్రభుత్వ రాయితీలతోపాటు సచివాలయంలో ఎరువులు, విత్తనాలు తీసుకుంటున్నాను. ఎంతో సంతోషంగా ఉంది. గతంలో పెట్టుబడుల కోసం అప్పులు చేసేవాళ్లం. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. సేద్యం సులభంగా మారింది. – సుబ్బరామిరెడ్డి, కౌలు రైతు, అంజిమేడు, ఏర్పేడు మండలం

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు



నేను 2.75 ఎకరాల వరకు కౌలుకు చేస్తున్నాను. సచివాలయం ద్వారా నాణ్యమైన ఎరువులు, విత్తనాలు ఇస్తున్నారు. గతంలో నకిలీ విత్తనాలు వచ్చేవి. అవి సక్రమంగా మొలకలు రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయేవాళ్లం, ఈ ప్రభుత్వం వచ్చాక అలాంటి పరిస్థితులు లేవు. మరోవైపు ఎరువులు సకాలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నారు. – సోమశేఖర్, కౌలు రైతు, చిల్లకూరు

వ్యవసాయ పనిముట్లు ఇచ్చారు



ఈ ప్రభుత్వం కౌలు రైతులకు అందిస్తున్న సేవలు ఎంతో భేషుగ్గా ఉన్నాయి. ప్రధానంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా సకల వసతులు కల్పిస్తోంది. రైతులకు అవసరమైన వరికోత యంత్రాలు, ట్రాక్టర్లు, 42 రకల వివిధ పనిముట్లు పెద్ద మొత్తంలో రాయితీతో అందిస్తోంది. గతంలో యూరియా దొరికేది కాదు. – కే.స్వామినాథన్, కౌలు రైతు

సందేహాలు నివృత్తి చేసుకోండి



పోలీస్ అబ్జర్వర్‌కు స్వాగతం పలుకుతున్న తిరుపతి జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

తిరుపతి క్రైమ్: ఎన్నికలకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవచ్చని పోలీస్ అబ్జర్వర్ అరవింద్‌సాల్వే సూచించారు. బుధవారం రాత్రి పోలీస్ అతిథి గృహానికి చేరుకున్న ఆయనకు తిరుపతి జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ సాదర స్వాగతం పలికారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ పోలీస్ పరిశీలకులుగా అరవింద్ సాల్వేను నియమించారు. ఈయన ఉదయం 11 నుంచి 12 గంటల వరకు ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ సమీపంలోని పోలీస్ అతిథి గృహంలో ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు. ప్రజలకు ఎటువంటి సందేహాలు ఉన్నా నేరుగా సంప్రదించవచ్చు. అంతేకాకుండా అత్యవసర సమయాల్లో 915414876 నంబర్‌లోనూ సంప్రదించవచ్చు.

క్లుప్తంగా

కారు బోల్తా

– దంపతులకు స్వల్పగాయాలు



బోల్తా పడిన కారు

చంద్రగిరి: కారు బోల్తాపడి దంపతులు స్వల్ప గాయాలతో బయటపడిన ఘటన పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారి అగరాల సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం.. తిరుపతిలోని ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ శిరీష మంగళవారం తన భర్త సుబ్రమణ్యంతో కలసి కారులో తిరువణ్ణామలైకు వెళ్లారు. బుధవారం ఉదయం తిరుగు ప్రయాణంలో అగరాల వద్ద వస్తున్న క్రమంలో కారు నడుపుతున్న సుబ్రమణ్యం నిద్రలోకి జారుకున్నాడు. దీంతో కారు రహదారి నుంచి సర్వీసు రోడ్డులోకి వెళ్లి పల్టీలు కొట్టుకుంటూ పంటపొలాల్లోకి దూసుకెళ్లింది. అయితే ఈ ప్రమాదంలో కారులోని ఎయిర్ బెలూన్ తెరుచుకోవడంతో దంపతులిద్దరూ స్వల్పగాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

భర్త అరెస్టు

వరదయ్యపాళెం: సాధనవారిపాళెంలో ఈ నెల 19న భార్య అంజలి (24)పై అనుమానంతో గొంతు నులిమి హతమార్చిన భర్త తూకివాకం రాజశేఖర్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సత్యవేడు సీఐ దివాకర్‌రెడ్డి తెలిపారు. ఈ విషయమై బుధవారం స్థానిక వరదయ్యపాళెం పోలీస్ స్టేషన్‌లో పాత్రికేయుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. భార్యపై అనుమానంతో తరచూ భర్త రాజశేఖర్ గొడవ పడేవాడు. ఈ నెల 20న భార్య అంజలి ఫోన్‌లో మాట్లాడడాన్ని అనుమానించి గొడవకు దిగాడు. దీంతో బాత్రూంలో స్నానం చేస్తున్న భార్యపై దాడి చేసి గొంతు నులిమి హత్యకు పాల్పడ్డాడు. అయితే ఆమె కొన ఊపిరితో తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. దర్యాప్తు చేస్తుండగా బుధవారం బీఎన్‌కండ్రిగ–సూళ్లూరుపేట రహదారి మార్గంలోని సాధనవారిపాళెం బస్టాప్ వద్ద నిరీక్షిస్తున్న భర్త రాజశేఖర్‌ను రహస్య సమాచారం మేరకు ఎస్ఐ ప్రతాప్, సిబ్బంది సహకారంతో అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు సీఐ వివరించారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా ఆయనకు కోర్టు రిమాండ్ విధించింది.

సర్కారు బడి.. చదువులమ్మ ఒడి

- తిరుపతి జిల్లాలోని ఎర్రావారిపాళెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి 261 మంది విద్యార్థులు ఈ ఏడాది పరీక్షలు రాశారు. ఇందులో 256 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి డివిజన్‌లో 211 మంది, రెండో డివిజన్‌లో 38, మూడవ డివిజన్‌లో ఏడుగురు ఉత్తమ మార్కులు సాధించారు. ఈ మండలంలో గత ఏడాది 74.57 శాతం ఫలితాలు రాగా, ప్రస్తుతం 98.08 శాతం ఫలితాలు వచ్చాయి.
- చిత్తూరు జిల్లాలోని ఎస్ఆర్‌పురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పది పరీక్షల్లో రాణించారు. ఈ మండలంలోని ప్రభుత్వ బడుల నుంచి 327 మంది పరీక్షలకు హాజరయ్యారు. 324 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో మొదటి డివిజన్‌లో 311 మంది, రెండో డివిజన్‌లో 9 మంది, రెండో డివిజన్‌లో నలుగురు ఉత్తమ మార్కులు సాధించారు. ఈ మండలంలో 99.08 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

- సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు
- నూతన సంస్కరణలతో ఉత్తమ ఫలితాలు
- కార్పొరేట్‌కు దీటుగా విద్యార్థుల ప్రతిభ
- తిరుపతి జిల్లాలో 9,752 మందికి ఫస్ట్ క్లాస్
- చిత్తూరు జిల్లాలో 15,465 మందికి ప్రథమశ్రేణి



588 మార్కులు సాధించిన చిత్తూరు జిల్లా కార్వేటినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని, తల్లిదండ్రులను సత్కరిస్తున్న టీచర్లు

చిత్తూరు కలెక్టరేట్ : సర్కారు బడుల్లో విద్యార్థుల ప్రతిభ పదోతరగతి పరీక్షల్లో నిరూపితమైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన విప్లవాత్మకమైన సంస్కరణలు ఉత్తమ ఫలితాలకు దోహదం చేశాయి. ప్రస్తుత ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానా కారణంగా చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో సత్ఫలితాలు వచ్చాయి. రెండు జిల్లాల్లో నమోదైన ఫలితాలు విద్యార్థుల సమర్థతకు అద్దం పడుతోంది. కార్పొరేట్, ప్రైవేట్ బడుల్లో చదువుతున్న విద్యార్థులకంటే సర్కారు బడుల్లో చదివిన వారు చక్కటి మార్కులు సాధించారు.

ప్రైవేట్‌కు దీటుగా..

చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్ల పిలలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధించారు. జిల్లాలోని 31 మండలాల్లో ఎస్ఆర్‌పురం మండలంలో అత్యధికంగా 99.08 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఆ తర్వాత గుడుపల్లె మండలంలో 99 శాతం, పూతలపట్టులో 98.86, తవణంపల్లె 98.79, రామకుప్పంలో 98.30 శాతం ఉత్తీర్ణులయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మొదటి డివిజన్‌లో 15,465 మంది పాస్ అయ్యారు. చిత్తూరు మండలంలో అత్యధికంగా 2,459 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ సాధించడం విశేషం.

ఎర్రావారిపాళెంలో అత్యధిక ఉత్తీర్ణత

తిరుపతి జిల్లాలోని 34 మండలాలకు గాను ఎర్రావారి పాళెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణతను సాధించారు. ఆ మండలంలో 98.08 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అలాగే నాగలాపురంలో 95.45, కేవీబీపురంలో 95.09, దక్కిలి లో 93.15, సత్యవేడులో 92.64, పిచ్చాటూరులో 92.06, రామచంద్రాపురంలో 91.64, బీఎన్ కండ్రిగలో 90.36 శాతం ఫలితాలు నమోదయ్యాయి. తిరుపతి అర్బన్‌లో అత్యధికంగా మొదటి డివిజన్‌లో 1,003 మంది పాస్ అయ్యారు.

పథకాలతో ప్రోత్సాహం

అమ్మ ఒడి, విద్యాకానుక, నాడు–నేడు, జగనన్న గోరుముద్ద, ట్యాబ్‌ల పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలతో సర్కారు బడుల్లోని విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహించింది. పిల్లలను బడికి పంపుతున్న తల్లుల ఖాతాల్లో ఏటా అమ్మ ఒడి నగదు జమ చేసింది. నాడు–నేడు పేరుతో పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దింది. ఇంగ్లిష్ మీడియం తీసుకువచ్చింది. బోధనా విధానాలను అత్యుత్తమంగా అమలు చేసింది.

మేదరపల్లిలో టీడీపీ గల్లంతు



ఎర్రావారిపాళెం: పార్టీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- వైఎస్సార్‌సీపీలో చేరిన 45 కుటుంబాలు

భాకరాపేట : చంద్రగిరి నియోజకవర్గం, ఎర్రావారిపాళెం మండలం, మేదరపల్లిలో టీడీపీ నుంచి 45 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎర్రావారిపాళెం మండలంలో బుధవారం తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనా దక్షత, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సేవాతత్వం, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అంకిత భావానికి ఆకర్షితులై పార్టీలో చేరినట్టు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో పీవీ.సుబ్రమణ్యం, కే.సుబ్రమణ్యం, ఆర్.సుబ్రమణ్యం, పీ.సుబ్రమణ్యం, భాస్కర్, భారతి, బాలసుబ్రమణ్యం, వెంకట్రామయ్య, శంకర్, చంద్ర, వెంకటరామయ్య, శివయ్య, సురేష్, రెడ్డెప్ప, రెడ్డెమ్మ, చెంగల్‌రెడ్డి, మునిరత్నం, పార్వతి, ఈశ్వరి, లక్ష్మీదేవి, ఈశ్వరమ్మ తదితరులు ఉన్నారు. ఎంపీపీ ఊటూకూరి రెడ్డెమ్మ, జెడ్పీటీసీ కరుణాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, జీసీఎస్ కన్వీనర్ చెంగల్‌రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, సర్పంచ్ సుబ్రమణ్యం, ఎంపీటీసీ సునీల్, హేమంత్‌కిశోర్, పెద్దరెడ్డెప్పరెడ్డి, రాజారెడ్డి, కృష్ణమూర్తి, బాలకృష్ణ, సిద్దరామిరెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, వెంకట్రామయ్య, రఘునాథ, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

‘ఆరణి’ అఫిడవిట్ నమ్మడానికేనా?

- కన్న కొడుకుల ఊసే ఎత్తని శ్రీనివాసులు
- పైగా ఆస్తుల విలువ తగ్గించి చూపిన వైనం
- గత ఎన్నికల అఫిడవిట్‌కు భారీ వ్యత్యాసం
- ఎన్నికల సంఘాన్ని ఏమార్చడమే లక్ష్యమా?



చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలో రూ.94 లక్షలుగా పేర్కొన్న ఆరణి నివాసం

ఆస్తుల వివరాలు

పేరు	- ఆరణి శ్రీనివాసులు
పార్టీ	- జనసేన
విద్యార్హత	- డిగ్రీ ఫెయిల్
చరాస్తి	- రూ.20.51 కోట్లు
స్థిరాస్తి	- రూ.61.41 కోట్లు
బంగారం, వెండి	- 3.350 కిలోలు
డైమండ్ ఆభరణాలు	- 167 గ్రాములు
ప్లాటినం ఆభరణాలు	- 101 గ్రాములు
అప్పులు	- రూ.82.66 లక్షలు

చిత్తూరు అర్బన్/ చిత్తూరు కలెక్టరేట్: చిత్తూరు ఎమ్మెల్యే, ప్రస్తుత తిరుపతి అసెంబ్లీ జనసేన పార్టీ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పచ్చి అబద్ధాలు చెబుతున్నారా..? ఎన్నికల అఫిడవిట్‌లో ప్రస్తావించిన అంశాల్లో ఉద్దేశపూర్వకంగా పలు విషయాలను దాచి ఉంచారా..? ఐదేళ్ల క్రితం ఉన్న ఆస్తుల్లో కొన్నింటిని ఇపుడు చూపించలేదా..? నాటి ఆస్తుల విలువ ఇపుడు ఏమాత్రం పెరగలేదా..? అనే ప్రశ్నలకు అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఇది ఉద్దేశపూర్వకంగా ఎన్నికల సంఘాన్ని తప్పుదారి పట్టించడమేనని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆరణి ఇచ్చిన అఫిడవిట్‌లో ప్రస్తావించిన పలు విషయాలు, ప్రస్తావించని అంశాలు పరిశీలిస్తే..

ఈసీని బురిడీ కొట్టించి

చిత్తూరుతో పోలిస్తే ఆరణి శ్రీనివాసులుకు కర్ణాటకలోనే ఆస్తులు ఎక్కువ. కర్ణాటకలోని కొడిహల్లిలో సర్వే.నం.7/3లో 89 సెంట్ల భూమి ఉన్నట్లు చూపించిన ఇతను 2019లో ఇచ్చిన ఎన్నికల అఫిడవిట్‌లో దాని విలువ రూ.4.09 కోట్లుగా చూపించాడు. కానీ ఇపుడు ఇచ్చిన అఫిడవిట్‌లో సైతం రూ.4.09 కోట్లుగానే చూపించడం ఈసీ చెవులో పువ్వులు పెట్టడమే. ఇక కన్నమంగళంలోని సర్వే.నం 162/03లో 6281 చ.అ స్థలం ఉన్నట్లు చూపించి, 2019లో దాని విలువ రూ.1.88 కోట్లుగా పేర్కొన్నారు. ఇపుడు కూడా దాని విలువ మారనట్లు అఫిడవిట్లో చూపించారు. చిత్తూరు నగరంలోని లక్ష్మీనగర్ కాలనీలో 3,960 చ.అ స్థలం, బంగ్లాను తలపించే ఆరణి నివాసం 2019లో రూ.40 లక్షలుగా, ఇపుడు రూ.94 లక్షలుగా చూపించారు. ప్రస్తుతం ఈ ఆస్తి మార్కెట్‌లో రూ.4 కోట్లకు పైగా పలుకుతోంది. అలాగే తిరుచానూరులోని సర్వే.నం–256/4లో 72 సెంట్లు భూమిని చూపించిన ఆరణి.. 2019లో దాని విలువ రూ.2.38 కోట్లుగా చూపించి, ఇపుడు రూ.1.50 కోట్లుగా చూపించారు. ప్రస్తుతం ఈ భూమి మార్కెట్ విలువ రూ.6 కోట్ల వరకు ఉంటుంది. ఇక తిరుపతి నగరంలోని దామినేడులోని సర్వే.నం 212–16ఏ 6.95 ఎకరాల భూమి విలువ 2019లో రూ.8.34 కోట్లు చూపిస్తే, ఇపుడు రూ.13.90 కోట్లుగా చూపించారు.

ప్రస్తావించని ఆస్తులు..

2019లో ఆరణి ఇచ్చిన అఫిడవిట్‌లో తనకు ఇద్దరు కుమారులున్నట్లు చూపించి, ఇపుడు వాళ్ల ఊసే ఎత్తలేదు. మరోవైపు చిత్తూరు నగరంలోని రామ్‌నగర్ కాలనీలోని 3,400 చ.అ ఉన్న ఐదు అంతస్తుల భవనం, చిత్తూరు ఉషానగర్ కాలనీలోని 14,400 చ.అ విస్తీర్ణం ఉన్న నాన్–అగ్రికల్చర్ భూములు, హైదరాబాద్ అమీర్‌పేటలో ఉన్న 7,100 చ.అ భవనం, చిత్తూరు ఇరువారంలో ఉన్న సర్వే.నం–250లోని 45 వేల అడుగుల వాణిజ్య స్థలం, అందులో నిర్మించిన 5 వేల అడుగుల కట్టడంపై ఎలాంటి ప్రస్తావన చేయలేదు. దీన్ని కావాలనే అఫిడవిట్‌లో దాచి ఉంచారా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

మోదీ మేకప్..‘చింతా’ ప్యాకప్

వచ్చె.. వచ్చె ఏఎన్నార్ వచ్చె
వచ్చె.. వచ్చె ఎన్టీఆర్ వచ్చె
జనంలోకి మేకప్పు లేకుండా
వచ్చె.. వచ్చె మోదీ వచ్చె
రూ.20వేల మేకప్పు ఖర్చుతో
ఉన్నాయ్‌ఆధారాల్.. ఇదే నా సవాల్..

అంటూ తిరుపతి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి చింతామోహన్ ప్రధాని మోదీ మేకప్పు మీద డిబేటు పెట్టె. అసలే ఎండలు భగభగమండుతున్నాయి. తిరుపతిలో అభ్యర్థులు ఎండల్లో చమటలు కక్కుతూ పోటాపోటీగా ప్రచారాలు చేస్తున్నారు. ఎప్పుడూ వైట్ అండ్ వైట్ డ్రెస్‌లో ఉండే చింతామోహన్ ఎండలకు ధాటికి చమటలు కక్కుతూ డ్రెస్ రంగు మారిపోతుంటే ఆ కోపం ఎగస్పార్టీ వాళ్ల మీద చూపించా. బుధవారం టీవీలోళ్లు ఆయన ముందు మైకులు పెట్టేకాడికి ప్రధాని మోదీమీద బుస్స్‌స్సమని ఇంతెత్తున లేచారు. నాగేశ్వరరావు, ఎన్టీఆర్ ప్రజల్లో ఏ మేకప్ లేకుండా వచ్చేవాళ్లని, మాట్లాడేవారని, అయితే మోదీ మాత్రం ఈ వయస్సులో కూడా మేకప్పు లేనిదే ప్రజల్లోకి రావడం లేదని చిందులేశారు. పైగా మోదీ రోజూ అక్షరాల 20వేల రూపాయలు మేకప్ కోసమే ఖర్చు పెడుతున్నారు! దీనికి తనవద్ద ఆధారాలు కూడా ఉన్నాయంటూ చెప్పేసరికి అక్కడున్న ఆడోళ్లు నోరెళ్లబెట్టారు! ఓయమ్మా.. సినిమా హీరోయిన్లు కూడా ఇంత ఖర్చు పెట్టరు కదా!? అనే ధర్మ సందేహంతో ఎవరి ముఖంలో ఎంత మేకప్ ఉందో చూసుకున్నారు. అక్కడే ఓ యవ్వనవతి కుతూహలం కొద్దీ





తన సెల్లు తీసి కాలిక్యులేటర్‌లో లెక్కలేసింది. అక్కో! చింతా సారు చెప్పే లెక్క ప్రకారం నెలకు మోదీకి మేకప్‌కు ఆ..రు..ల..క్ష..ల.. రూపాయలక్కా! అని గుడ్లు తేలేసింది. దీంతో ఆమె ముఖంపై ఉన్న మేకప్ అంతా చెరిగిపోయింది!

– తిరుపతి అలిపిరి

ఆయిల్ ట్యాంకరును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

తిరుమల : తిరుమల రెండో ఘాట్ రోడ్డులో ముందు వెళుతున్న ఆయిల్ ట్యాంకరును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. బుధవారం జరిగిన ఈ ఘటనలో భక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. తిరుపతి నుంచి తిరుమలకు కొందరు భక్తులు ఆర్టీసీ బస్సులో బయలుదేరారు. వీరి వాహనం మధ్యలో ఉండగా ఎదురుగా వెళుతున్న ఆయిల్ ట్యాంకరును అధిగమించబోయి ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న భక్తులకు స్వల్పగాయాలయ్యాయి. వెంటనే సమాచారం అందుకున్న ఘాట్‌రోడ్డు భద్రతా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని అంబులెన్స్‌లో తిరుమల అశ్విని ఆస్పత్రికి తరలించారు. అనంతరం బస్సును పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.





ప్రమాదంలో గాయపడిన భక్తులు

5 ఎకరాల గడ్డివామి దగ్ధం

ఏర్పేడు: మండలంలోని ఆమందూరు వ్యవసాయ పొలాల్లో బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో 5 ఎకరాల గడ్డివామి దగ్ధమైంది. గ్రామస్తుల కథనం మేరకు .. గ్రామానికి చెందిన సుబ్బరత్నమ్మ 5 ఎకరాల ఎండు గడ్డిని మోపులు కట్టి వ్యవసాయ పొలాల్లో నిల్వ చేసుకుంది. బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గడ్డివామి పూర్తి కాలిపోయింది. మంటలు అదుపుచేయడానికి ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. రూ.2 లక్షల నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

Real Estate

TOLET
రాములవారి దక్షిణ మాడవీధి D.No.7-3-114, చంద్రాంజలి బిల్డింగ్‌లో 1st ఫ్లోర్‌లో సింగిల్ బెడ్ రూంహౌస్(2)బాడుగకు ఇవ్వబడును. (బ్రాహ్మణులు,వైశ్యులకు,శాఖాహారులకు). 9849668777.

BUSINESS OFFER
ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మిషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు. 9310515624, 8800498710

Wanted

తిరుపతిలో ప్రముఖ కాలేజీకి లేడీ టెలీ కాలర్స్, PRO's, కన్సల్టెంట్స్, బస్ డ్రైవర్స్ (హెవీ) కావలెను. Contact Cell: 8185011000.

రమణ విలాస్, రేణిగుంటలో నందు పనిచేయుటకు అనుభవం గల టీ మాస్టర్, క్యాషియర్, సెక్యూరిటీ మరియు నైట్ షిఫ్ట్ క్లీనర్స్ కావలెను. సెల్: 8639258775

Immediate Requirement of staff in Navayuga Mutually Aided Co-operative Society Limited as a Advisor Age limit 25 years and above Womens and Bank Retired Employees are given prerioty Minimum Salary 10K to 30K, Job Location: Tirupati (Urban & Rural), Contact Cell: 99760 24365, 83286 57347, web.navayugamacs.com

ప్రముఖ Shopping Online App కొరకు డిస్ట్రిబ్యూటర్స్, డెలివరి బాయ్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 91828 72855.

Wanted Teachers Pre Primary, Primary, Higher for all subjects, Hostel Wardens, PET, Computer Faculty, Attractive Salary, S.N.Puram, Tirupati, 9290898331, 7013881383.

రేణిగుంటలో పనిచేయుటకు ASO / SG లు కావలెను. నెలకు/8 గం. జీతం: 13,188 / 11,688. ఎత్తు 5.6"/22-40 సం॥ లోపు/10th పాస్. సెల్: 8919808707, 7993290289

తిరుపతి కరకంబాడి రోడ్డు నందు ప్రముఖ హోటల్లో పనిచేయుటకు టీ మాస్టర్స్, క్యాషియర్ కావలెను. సంప్ర Ph: 9989208484, 8074750709

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18K. Ph: 9160900024/ 9640400073

ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 90596 63584, 95028 15217

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవాళ్ళు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000 - 40,000, ఫ్రీ రూమ్+భోజనం, Hyd. Ph: 9014885406

మన పట్టణాలలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ చదివిన యువతి/యువకులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సంప్ర॥ 7671043307

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

గమనిక

టీడీపీ నుంచి 200 మంది వైఎస్సార్‌సీపీలో చేరిక



రేణిగుంట: కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



నాయుడుపేట: పార్టీలో చేరిన యువతతో ఎమ్మెల్యే సంజీవయ్య

నాయుడుపేట టౌన్ : ప్రజాసంక్షేమే ధ్యేయంగా ముందుకు సాగుతూ అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి సీఎంగా చేసుకునేందుకు అందరూ సన్నద్ధమవుతున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట చెందిన టీడీపీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు తిరుణామలై గౌతమ్(చిన్నా)తో పాటు 200 మంది యువత బుధవారం ఎమ్మెల్యేతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, నాయకులు చదలవాడ కుమార్, పాపాడి చంద్రారెడ్డి, ధారారవి, పీ.రాము, ముస్లింమైనారిటీ నాయకులు రఫీ, నార్నేపాటి రవిశర్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చట్టేవారిపాళెం వాసులు

భాకరాపేట : చిన్నగొట్టిగల్లు మండలం, చట్టేవారిపాళెం పంచాయతీకి చెందిన టీడీపీకి చెందిన 8 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో మల్లికార్జున్, నాగరాజు, మురళి, దామోదరం, నాగరాజ, వెంకట్రామయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో చట్టేవారిపాళెం డివిజన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి : పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

టీడీపీలో బీసీలంటే చిన్నచూపు

శ్రీకాళహస్తి: టీడీపీలో బీసీలంటే చిన్నచూపని ఆ పార్టీ నాయకులు పలువురు వాపోయారు. ఈ మేరకు చేమూరు నుంచి పుల్లయ్య, చంద్రయ్య, గంగలపూడి నుంచి పోలయ్య, కృష్ణ, అక్కుపల్లి కృష్ణయాదవ్ టీడీపీని వీడి బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు శ్రీనివాసయాదవ్, తిరునాలయాదవ్, వంశీ, గంగాయాదవ్, పాడి చంద్ర, జయరామ్‌యాదవ్, దయాకర్ యాదవ్, చిర్రి నాగేశ్వరరావుయాదవ్, శ్రీనుయాదవ్ పాల్గొన్నారు.

భారీగా చేరికలు

రేణిగుంట: రేణిగుంట మండలంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి భారీగా వలసల జోరందుకుంది. మండలంలోని వెదుళ్లచెరువుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ఢిల్లీరెడ్డి, మిన్న.తిరుపాల్‌శెట్టి, మేకల కృష్ణయ్య, అలాగే గుత్తివారిపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మునిరాజారెడ్డి తన అనుచరులతో కలసి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే రేణిగుంట పట్టణం 18వ వార్డు జ్యోతినగర్ పరిధిలో వార్డు సభ్యుడు ఇన్నానాథన్ ఆధ్వర్యంలో టీడీపీ నుంచి 50 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో బాల, కుమార్, రాఘవయ్య, మునిరత్నం, శంకర్, కృష్ణమూర్తి, శౌరి, ఇంద్ర, వాణి, స్టెల్లా, భారతి, మల్లిక, గాయత్రి తదితరులు ఉన్నారు. అలాగే ఎంపీటీసీ సుందరమూర్తి ఆధ్వర్యంలో పత్నీకులంకు చెందిన 50 మంది టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మునస్వామి, దాస్, జోసెఫ్, కేశవ, రాజా, రాజేష్, దిలీప్, ప్రకాష్, రాణి, రీనరోస్, యమున, సుగుణ తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన వీరందరికీ ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



చిన్నగొట్టిగల్లు : పార్టీలో చేరిన వారితో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

SREE RAMA ENGINEERING COLLEGE(SRET)
RAMI REDDY NAGAR, KARAKAMBADI ROAD, MANGALAM(BO) TIRUPATI-517507. Ph: 0877-6578558, 9704566669, 9963466669.
EAPCET / ECET / ICET / PGECET- SRET
FACULTY RECRUITMENT
Applications are invited from the eligible candidates for the Positions of Professors, Associate Professors and Assistant Professors in CIVIL, EEE, MECH, ECE, CSE, AI & DS, MBA, English, Chemistry, Physics, Mathematics departments.
Qualification and salary : As per AICTE norms.
Preference will be given for Ph.D Candidates.
NON-TEACHING POSITIONS : Physical Director, Lab Technicians, Assistant Librarian, Accounts officer, Data Entry Operators with essential Computer Skills.
Interested candidates can send their resumes along with passport size photograph, scanned copies of certificates & experience details on or before 27.04.2024 (Saturday) through mail: principal@sreerama.ac.in.
NOTE : Selected Candidates will be called for interviews.
PRINCIPAL

అందుబాటు ధరలో ఉద్యోగప్రకటన
అద్భుతమైన స్పందన...
సాక్షి
APPOINTMENTS
ఉద్యోగావకాశములు
మీ ఎంపికకు సులువైన మార్గం
ప్రతి మంగళ, శుక్రవారం
సాక్షి దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించండి.
SAKSHI
99122 20586
99516 02971